




# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 315 ఎడిటర్: కె.యువరాజ్ మంగళవారం 25-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


# రాష్ట్రానికి అవమానం




**హైదరాబాద్, ఆగస్టు 24 (వన్‌నేషన్):** "నేను అమెరికా వెళ్లాలనుకున్న సమయంలోనే 'వైబ్రెంట్ గుజరాత్' పేరిట ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ కూడా పెట్టుబడుల కోసం అమెరికా, కెనడా పర్యటనకు వెళ్లారు. అమెరికా పెట్టుబడులు గుజరాత్‌కు రాకుండా, తెలంగాణకు వెళ్తాయన్న ఉద్దేశంతో నా పర్యటనకు అనుమతి నిరాకరించారు. గుజరాత్ అభివృద్ధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశం తప్ప రాజకీయ కారణాలేవీ లేవు. ఇది పూర్తిగా రాజకీయ వివక్ష. తెలంగాణ అభివృద్ధిని అడ్డు కోవడమే. కేంద్రం వైఖరి ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం" అని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తన పర్యటనను ఎందుకు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణకు వచ్చే పెట్టుబడులను గుజరాత్‌కు మళ్లించ డానికే కేంద్రం కుట్ర చేసిందంటూ ధ్వజమెత్తారు. లండన్ పర్యటనను ముగించుకుని సోమవారం హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సచివాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికసిత్ భారత్‌లో భాగంగా తెలంగాణ రైజింగ్- 2047 లక్ష్యంతో విదేశీ పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లాలన్న తన పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. తమ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు కూడా ఖండిస్తున్నారని, పార్లమెంటులో తమ పార్టీ ఎంపీలు ఈ అంశాన్ని లేవనెత్తుతారని తెలిపారు. "తెలంగాణను కేంద్ర ప్రభుత్వం చులకనగా చూస్తోంది. చిన్నచూపుతో వివక్షను ప్రదర్శిస్తోంది. నా అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించడమంటే.. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవమానించినట్టే. పైగా, అనుమతి నిరాకరణకు రాజకీయ కారణాలను ఆపాదించడం సమంజసం కాదు. లండన్, అమెరికా పర్యటనలకు సంబంధించి విదేశాంగ శాఖకు దరఖాస్తు చేసిన సమయంలోనే అన్ని వివరాలను, సమావేశాల వివరాలను వెల్లడించాను. అయినా, లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. అమెరికాకు అనుమతి నిరాకరించడం ఏమిటి!?" అని ప్రశ్నించారు. మోదీ ఇంకా గుజరాత్‌కు సీఎం మాదిరిగా,

3లో

# బీసీల అగ్రపథం.. చంద్రబాబు సంకల్పం




**అమరావతి, ఆగస్టు 24 (వన్‌నేషన్):** ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన 1983 నుంచి నేటి వరకూ టీడీపీ ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేస్తూ వస్తున్నది. బీసీలకు రిజర్వేషన్ల ప్రక్రియలో కీలకమైన రాజకీయ విప్లవానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీలకు 20శాతం ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లను అమలు చేశారు. ఎన్టీఆర్ అందజేసిన ప్రోత్సాహంతో దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, యనమల రామకృష్ణుడు, తెలంగాణకు చెందిన దేవేందర్‌గౌడ్ సహా ఎందరో బీసీ నేతలు పాలనలో నూతన ఒరవడులు సృష్టించారు. వారే కాకుండా, స్థానిక సంస్థల్లోనూ బీసీ నాయకత్వం భళా అనిపించుకుంది.దఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వ పగ్గాలు అందుకున్న చంద్రబాబునాయుడు మొదటి నుంచి బీసీలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తూ వస్తున్నారు. 1987లోనే ఎన్టీఆర్ బీసీలకు 27శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే, చంద్రబాబు ఆ సంఖ్యను 34శాతానికి పెంచారు. ఆనాడు బీసీల రాజకీయ ప్రాధాన్యానికి తీసుకున్న నిర్ణయం మరెందరో బీసీ నేతలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యమయ్యే అవకాశం కలిగించింది. తరవాత వచ్చిన ప్రభుత్వాలు కూడా బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వచ్చాయి. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్... నా బీసీలంటూనే విశ్వాస ఘాతుకానికి పాల్పడ్డారు. బీసీలు ఎప్పుడూ టీడీపీ పక్షమేనని వారిపై జగన్ కక్షగట్టారు. రాజకీయంగానే కాకుండా ఆర్థికంగా మేలు చేసే 'ఆదరణ' వంటి పథకాలను కూడా రద్దు చేశారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారు. ముఖ్యంగా బీసీలకు రాజకీయ అండదండలు అందజేసే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు 10శాతం మేర కోత పెట్టారు. ఎన్నికల సమయంలో నారా లోకేశ్ తన పాదయాత్రలో బీసీల సమస్యల పరిష్కారానికి భరోసా ఇస్తూ వచ్చారు. జగన్ అసమర్థ, కక్షపూరిత పాలనతో విసిగివేసారిన బీసీలు... చంద్రబాబునాయుడు నేతృత్వంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారు.

## ప్రముఖ గాయని గాయకులను ఘనంగా సత్కరించిన

# మాజీ మంత్రి సిరికొండ మధుసూదనా చారి

**- ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ నాయకులు ఆర్గనైజర్ జే పీ - గాయని గాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన శ్రీనివాస్ సిరి**




**హైదరాబాద్, ఆగస్టు 24 (వన్‌నేషన్):** హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ కళాభారతి లో ఉదయం 10 గంటల నుండి రాత్రి పది గంటల వరకు సాగినతెలుగు సంగీత విభావారి కార్యక్రమంలో భాగంగా మెగాస్టార్ చిరంజీవి ,కింగ్ నాగార్జున నటించిన పలు సినిమాల్లోని మెలోడియస్ పాటలను తీసుకొని గాయని గాయకులు పాడి వినిపించారు తదనంతరం తెలంగాణ మొట్టమొదటి స్పీకర్ మాజీ మంత్రివర్యులు సిరికొండ మధుసూదనాచారి విశిష్ట అతిథిగా విచ్చేసి అందర్నీ అభినందించారు శాలవలతో సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు మధుసూదన చారి మాట్లాడుతూ సంగీతం అంటే మీ అందరికీ ఆరో ప్రాణమని, నాకు సంగీతం అంటే ఇష్టమని స్వర్గీయ నందమూరి తారక రామారావు దగ్గర ఎనిమిది సంవత్సరాలు పనిచేశానని ఆయన ప్రోత్భలంతోటే రాజకీయాల్లోకి వచ్చానని ఆలనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆర్గనైజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు 12 గంటల పాటు సాగిన ఈ కార్యక్రమానికి వచ్చి తమ తమ గళాలను వినిపించి శ్రోతలను ఉర్రూతలూగించిన ప్రతి ఒక్క గాయని గాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. కొసమెరుపుగా అమృత శ్రీ వర్షిని సాంస్కృతిక సేవా సంస్థ ,అధ్యక్షులు ఆర్గనైజర్ ,సింగర్, సీనియర్ జర్నలిస్ట్ సామాజికవేత్త, బహుగల గాయకులు, స్వర శ్రీ డాక్టర్ కొండలరావు, సిరి కలిసి ఆలపించిన యుగళ గీతం ,ఓసి మనసా నీకు తెలుసా ,పాట శ్రోతలను ఉర్రూతలూగించింది హాలు మొత్తం కేరింతలతో చప్పట్లతో ఈలలతో మారుమొగింది ఈ కార్యక్రమంలో గాయని గాయకులతో పాటుగా ప్రేక్షకుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు

# రాష్ట్రంలో చెదురుమదురు వర్షాలు



**విశాఖపట్నం, ఆగస్టు 24 (వన్‌నేషన్):** వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా పయనించి ఉత్తర ఒడిశా, ఝార్ఖండ్ పరిసరాల్లో కొనసాగుతోంది. ఇది మంగళవారానికి ఒడిశాలోని మారుమూల ప్రాంతాల వైపు పయనిస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో సోమవారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు కురిశాయి. విజయనగరం జిల్లా సతివాడలో 4.95, అనంతపురంలో 3.62, బొబ్బిలిలో 3.25 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో చెదురుమదురుగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరాంధ్ర తీరంలో బలమైన గాలులు వీస్తున్నందున మంగళవారం మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని సూచించింది.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# బిజెపి ఎస్సీ మోర్చా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులుగా బండారి రవి



**మల్కాజిగిరి, ఆగస్టు 24 (వన్ నేషన్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అర్బన్ బిజెపి ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులుగా గౌతమ్ నగర్ డివిజన్ మల్లికార్జున గారికి చెందిన బండారి రవి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కటికల సుధాకర్ నియామక ఉత్తర్వులను జారీ చేసినట్లు సోమవారం మల్లికార్జున నగర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో బండారి రవి తెలిపారు. ఈ సందర్భంగా బండారి రవి మాట్లాడుతూ పదవి వచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. పార్టీలో మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. రానున్న రోజులలో మేడ్చల్ జిల్లా లో బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు పదవి రావడానికి కృషిచేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసంశెట్టి శ్రీనివాస్, ఇతర పార్టీ పెద్దలకు బండారి రవి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కారు డీటైలింగ్ స్టూడియో--44 ప్రారంభం

## కార్ల అందానికి కొత్త మెరుపు.. డీటైలింగ్ స్టూడియో



**హైదరాబాద్,ఆగష్టు 24(వన్ నేషన్):**ఎల్బీనగర్ నియోజికవర్గం, చింతల్ చెక్ పోస్ట్ సమీపంలో ఆధునిక సాంకేతికతతో ప్రీమియం కారు కేర్ సేవలు హైదరాబాద్ నగరంలో కార్లకు అత్యాధునిక డీటైలింగ్, క్లీనింగ్, కేర్ సేవలను అందించేందుకు కారు డీటైలింగ్ స్టూడియో--44 ప్రారంభించడం జరిగింది అనిఅన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు గడ్డం వినీత్,అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.. సోమవారం చింతలకుంట చెక్పోస్ట్ నుండి సాగర్ వెళ్లే రోడ్డు లో స్టూడియో 44 ప్రారంభించడం జరిగిందన్నారు. మా స్టూడియోలో కారు కేర్లో సరికొత్త అడుగు నాణ్యతే ప్రధాన లక్ష్యం అని అన్నారు. కార్లకు ప్రీమియం లుక్ యజమానులకు పూర్తి సంతృప్తి డీటైలింగ్, క్లీనింగ్, పాలిషింగ్ తదితర కారు కేర్ సేవలను ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడంతో కారు యజమానులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.ప్రతి కారు కొత్తదిలా మెరవాలి డీటైలింగ్ కారు అందం, నాణ్యత, సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు స్టూడియో--44 ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులు స్టూడియో సేవలను అభినందించి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ప్లకార్డులు నిరసన కార్యక్రమం



**హైదరాబాద్,ఆగష్టు 24(వన్ నేషన్):** మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయం ఎదుట ప్రశాంతి హిల్స్ డివిజన్ జనప్రియ మహా నగర్ కాలనీ వాసులు, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్లకార్డులు పట్టుకొని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ లైన్మెన్ ను ఏర్పాటు చేయడంతో జనప్రియ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. డిప్యూటీ కమిషనర్ కు, HMWS సిబ్బందికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# వచ్చేనెల 10న వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



**హైదరాబాద్,ఆగష్టు 24(వన్ నేషన్):** భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ గారి వచ్చేనెల 10 తారీకు వర్ధంతి ఘనంగా నిర్వహిద్దామని మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దవూర బ్రహ్మయ్య రజక అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ తెలంగాణ పోరాట చరిత్రలో తన ధైర్యసహసాలతో చెరుగని ముద్ర వేసిన మహనీయురాలు చాకలి ఐలమ్మ భూమికోసం,భుక్తి కోసం, విముక్తి కోసం, సాగిన పోరాటానికి ఆమె ఒక గొప్ప ప్రతికగా నిలిచారు. సామాజికంగా అణగారిన వర్గాలకు చెందిన సాధారణ మహిళగా జీవితం ప్రారంభించిన ఐలమ్మ దొరల దౌర్జన్యాలకు, వెట్టి చాకిరికి, భూస్వాముల ఆధిపత్యానికి ఎదురు నిలిచి అసాధారణమైన పోరాట స్ఫూర్తిని ప్రదర్శించారు. నిజాం పాలన కాలంలో తెలంగాణ గ్రామీణ ప్రాంతంలో భూస్వాములు, దేశ్ముకులు, దొరల పెత్తనం తీవ్రంగా ఉండేది. పేదలు అనేక రకాల దోపిడికి గురయ్యేవారు. వెట్టి చాకిరి, అక్రమ పనులు, భూములపై పెత్తనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం పెరుగుతున్న సమయంలో చాకలి ఐలమ్మ ధైర్యంగా తన హక్కు కోసం నిలబడ్డారు. జనగాం ప్రాంతంలో పాలకుర్తిలో తమకు చెందిన భూమిని అక్రమించుకోవడానికి ప్రయత్నించిన భూస్వామ్య శక్తులకు లొంగలేదు. తన భూమిని కాపాడుకోవడమే కాకుండా తనలాంటి పేదలు కష్టజీవులు తమ హక్కుల కోసం పోరాడాలనే స్ఫూర్తిని కలిగించారు. ఆమె పోరాటానికి కమ్యూనిస్టులు,ఉద్యమకారులు, రైతంగా పోరాటకారులు, అండగా నిలిచారు. ఐలమ్మ చూపిన తెగువ తెలంగాణ రైతంగ పోరాటంలో ప్రజలకు మరింత ధైర్యాన్ని ఇచ్చింది. “భూమి దున్నేవాడిది లి అనే నినాదానికి ప్రతిరూపంగా ఐలమ్మ పోరాటం చిరస్థాయిగా నిలిచింది. ఆమె ఒక వ్యక్తి కోసమే మాత్రమే కాకుండా పేద రైతులు, మహిళలు, కూలీలు, అణగారిన వర్గాల ఆత్మగౌరం కోసం పోరాడారు. మహిళలు కూడా అన్యాయానికి వ్యతిరేకంగా ముందుండి పోరాడారని ఆమె తన జీవితంలో నిరూపించారు. చాకలి ఐలమ్మ జీవితంనేటి తరానికి స్ఫూర్తిదాయకం. సామాజిక నాయం, సమానత్వం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం జరిగే పోరాటంలో ఆమె స్ఫూర్తి చిరస్మరణీయమం. యువత, మహిళలు, ఐలమ్మ పోరాట చరిత్రను తెలుసుకొని ఆమె ఆశయాలను ముందు తీసుకెళ్లే అవసరం ఎంతైనా ఉంది. అందుకే ఆమె వర్ధంతి కార్యక్రమాన్ని వచ్చే నెల 10 తారీకు గ్రామ గ్రామాన మండల మండలాలలో జిహెచ్ఎంసి పరిధిలో పట్టణ ప్రాంతాలలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆమెకు నివాళులర్పిద్దామని మన ఆలోచన సాధన సమితి మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అన్నారు.

# ‘రెడీ టూ సర్వ్’ ఫౌండేషన్

## - అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సేవ



**ఎల్బీనగర్ ప్రతినిధి ఆగస్టు 24(వన్ నేషన్):** గాంధీ ఆస్పత్రి వద్ద వద్ద రెడీ టూ సర్వ్’ ఫౌండేషన్ – అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సేవ అన్నదానం నిర్వహించారు. ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందిస్తూ వందలాది మందికి ఆహారం అందించారు. ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే పేద రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ‘రెడీ టూ సర్వ్’ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

ఈ సేవ కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ ఆంజనేయ ప్రసాద్, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, నాగమోహన్,ఎస్.బి.ఐ, రామకృష్ణ, యాక్టర్ విజయ భాస్కర్, తదితరులు పాల్గొని ఆహారం వడ్డించారు.

సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పేద ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. ఈ సేవా కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా పాల్గొని, స్వయంగా ఆహారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

# భీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ ని ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి ఆగస్టు 24(వన్ నేషన్):** భీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానిక నాయకుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విచ్చేసి భీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో లిలిభీష్మా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్స్ అధినేత బి. కోటేశ్వరరావులి ఈ విద్యాసంస్థను స్థాపించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా భీష్మా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్స్ అధినేత బి. కోటేశ్వరరావులి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం ఎన్నో దశాబ్దాలు గడిచినా భారత విద్యావ్యవస్థలో ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు, పరిశోధనలు మరియు నైపుణ్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

కాలానికి అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు తీసుకురావడం అత్యవసరమని పేర్కొన్నారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా పిల్లల్లో లిఆలోచనా శక్తి, విశ్లేషణాత్మక దృక్పథం, సృజనాత్మకత మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే విద్యా విధానం అవసరమనిలి తెలిపారు. ఈ లక్ష్యంతోనే భీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ను ప్రారంభించామని చెప్పారు. జపాన్, సింగపూర్, ఫిన్లాండ్ వంటి దేశాల్లో అమలవుతున్న ఆధునిక విద్యా విధానాల నుంచి స్ఫూర్తి పొందుతూ లిఅనాలిటికల్ థింకింగ్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ మరియు పిల్లల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చే విద్యనులి అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమకారులు అశోక్ మాట్లాడుతూ, జర్నలి స్టుగా, పొలిటికల్ అనలిస్ట్గా, విద్యావేత్తగా అనుభవం కలిగిన బి. కోటేశ్వరరావు స్థాపించిన భీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ విద్యారంగంలో సానుకూల మార్పులకు దోహదపడుతుం దని ఆశాభావం వ్యక్తం చేశారు. నేటి సమాజానికి అవస రమైన ఆధునిక, విలువలతో కూడిన విద్యను అందించ డంలో భీష్మా సంస్థ విజయవంతం కావాలని ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మనోహర్, సీఐ కాశీరాం నాయక్, సీఐ నాగమల్లు అంజన్న , సీఐ ఏడుకొండలు, స్థానిక నాయకులు రవి కుమార్ గుప్తా,వినయ్ పటేల్ లిలి తదితరులు పాల్గొని భీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.. గురువులకు ఘన సత్కారం



**నిడమనూరు, ఆగస్టు 24 (వన్ నేషన్):** నిడమానూరు, 2005--2006 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. చదువు పూర్తి చేసుకుని రెండు దశాబ్దాలు (20 సంవత్సరాలు) పూర్తయిన సందర్భంగా మిత్రులందరూ ఒకే వేదికపైకి చేరి సందడి చేశారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించి, ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. నాటి మధుర జ్ఞాపకాలను, చిన్ననాటి పాఠశాల ముచ్చట్లను ఒకరితో ఒకరు పంచుకుంటూ పూర్వ విద్యార్థులు ఆనంద డోలికల్లో తేలియాడారు. ఎంతటి ఉన్నత స్థానాలకు చేరినా తమ పాఠశాల, గురువులు, స్నేహితులను మరువబోమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం అందరూ కలిసి ఉత్సాహంగా గ్రూప్ ఫొటోలు దిగుతూ వేడుకలను ఘనంగా ముగించారు.



# నకిలీ వస్తువులను కొనుగోలు చేసిన 89% మంది భారతీయ వినియోగదారులు

## వినియోగదారులలో మరింత అవగాహన పెంచాలని ASPA-CRISIL నివేదిక పిలుపు

**తొమ్మిది నగరాలు, ఆరు రంగాలలో (దుస్తులు, ఎఫ్ఎమ్‌సీజీ, ఆటోమొబైల్ విడిభాగాలు, వినియోగదా రు వస్తువులు, ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులు) 1,639 మంది వినియోగదారు లపై దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనం. 89% మంది వినియోగదారులు తమ జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా నకిలీ ఉత్పత్తిని కొనుగోలు చేశారు; వినియోగదారుల్లో మరింత అవగాహన పెంచేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవ సరం ఉందని 93% మంది అభిప్రాయపడ్డారు. దుస్తులు, ఎలక్ట్రానిక్స్ మొదలుకొని ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు, ఎఫ్ఎమ్‌సీజీ వరకు- అధ్యయనం చేసిన ప్రతి రంగం లోనూ నకిలీల వ్యాప్తి ఉంది**



**హైదరాబాద్, ఆగస్టు 24 (వన్‌నేషన్):** హైదరాబాద్ లో జరిగిన "ఫేక్ ఫ్రీ ఇండియా" (నకిలీ రహిత భారత్) కార్యక్రమంలో ASPA--CRISIL భారతదేశంలో నకిలీల స్థితిగతులు 2025' నివేదిక వివరాలను వెల్లడిస్తూ, వినియోగదారులు నకిలీ వస్తువులను గుర్తించడంలో సహాయపడేందుకు మరింత వినియోగదారు అవగాహన, సులభమైన ఉత్ప త్తి నిర్ధారణ విధానాలు అవసరమని అథెంటికేషన్ సొల్యూషన్ ప్రొవైడర్స్ అసోసియేషన్ (ఆస్పా) నేడు పిలుపు నిచ్చింది. ఈ నివేదిక ముఖ్యాంశాలను ఆస్పా ప్రెసిడెంట్ శ్రీ అంకిత్ గుప్తా సమర్పించారు.

దుస్తులు, ఎఫ్ఎమ్‌సీజీ, ఆటోమొబైల్ విడిభాగాలు, వినియోగదారు మన్నికైన వస్తువులు, ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులు వంటి ఆరు కీలక రంగాలను కవర్ చేస్తూ, తొమ్మిది భారతీయ నగరాల్లోని 1,639 మంది వినియోగదారులపై నిర్వహించిన సర్వే ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. దీని ప్రకారం, 89% మంది వినియోగదారులు తమ జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా నకిలీ ఉత్పత్తిని కొనుగోలు చేసినట్లు తేలింది, అలాగే 35% మంది గత 12 నెలల్లో తాము నకిలీ ఉత్పత్తిని ఎదుర్కొన్నట్లు (చూసినట్లు లేదా కొన్నట్లు) నివేదిం చారు. స్థానిక మార్కెట్లలో లభించే ఉత్పత్తులలో దాదాపు 29% నకిలీలు ఉండవచ్చని వినియోగదారులు అంచ నా వేశారు, గత సంవత్సర కాలంలో తమ ప్రాంతంలో నకిలీల వ్యాప్తి పెరిగిందని 74% మంది నమ్మారు. అయితే, ఆశాజనకమైన విషయం ఏంటంటే, 50% మంది వినియోగదారులు తాము తెలిసి ఎప్పుడూ నకిలీ వస్తువును కొనబోమని చెప్పారు - ఈ నివేదిక 2022 బేస్‌లైన్ (తొలి సర్వే)తో పోలిస్తే ఇది గణనీయ పెరుగుదల. కాగా, విని యోగదారుల్లో మరింత అవగాహన కల్పించే ప్రచార కార్యక్రమాలు అవసరమని 93% మంది అభిప్రాయపడ్డారు.

నివేదికలోని పరిశీలనలకు సంబంధించిన ప్రాంతీయ విస్తృతిని హైలైట్ చేస్తూ, సర్వేలో భాగమైన దక్షిణ భారతదేశంలోని మూడు నగరాలు --- హైదరాబాద్, చెన్నై, బెంగళూరులో, గత 12 నెలల్లో నకిలీ ఉత్పత్తిని ఎదుర్కొన్న వినియోగదారుల వాటా హైదరాబాద్‌లో అత్యధికంగా 46 శాతంగా నమోదైంది. మొత్తం 9 నగరాల్లో ఇదే అత్యధిక శాతం. అదే ప్రమాణంలో చెన్నై 39 శాతం, బెంగళూరు 33 శాతం వాటాను నమోదు చేశాయి. దక్షిణ భారతదేశంలో నకిలీ ఉత్పత్తుల సమస్య విస్తృతంగా ఉందని, ఇది భవిష్యత్తులో ప్రత్యేకంగా పరిశీలించాల్సిన అంశమని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.

అధ్యయనం చేసిన ప్రతి రంగంలోనూ నకిలీల వ్యాప్తి ఉందని ఈ నివేదిక కనుగొంది. వినియోగదారుల అంచనాల ప్రకారం ఈ నకిలీల ప్రభావం అత్యధికంగా దుస్తుల రంగంలో (34%) ఉంది, ఆ తర్వాత స్థానాల్లో కన్స్యూమర్ ఎల క్ట్రానిక్స్ (31%), ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు (28%), ఎఫ్ఎమ్‌సీజీ (25%), వ్యవసాయ రసాయనాలు (23%), ఆటోమొబైల్ విడిభాగాలు (22%) ఉన్నాయి. ఈ సమస్య ఏదో ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాలేదని, విని యోగదారులు ప్రతిరోజూ కొనుగోలు చేసే అన్ని రకాల వస్తువులలోనూ విస్తరించి ఉందని ఇది స్పష్టం చేస్తోంది.

వినియోగదారుల ప్రవర్తన విషయానికి వస్తే, 62% మంది వినియోగదారులు తాము ఇప్పుడు కొనుగోలు చేయ డానికి ముందే వస్తువు అసలైన నాణ్యతను ఎల్లప్పుడూ సరిచూసుకుంటున్నామని చెబుతున్నప్పటికీ, అందు కోసం కేవలం 34% మంది మాత్రమే హోలోగ్రామ్‌లను, 23% మంది క్యూఆర్ కోడ్‌లను, 13% మంది డిజిటల్ గుర్తింపులను తనిఖీ చేస్తున్నారు. దాదాపు 59-66% మంది వినియోగదారులు వస్తువు అసలైనదా కాదా అని నిర్ధారించుకోవడానికి ఇప్పటికీ ప్యాకేజింగ్ నాణ్యత, బ్రాండింగ్‌పై మాత్రమే ఆధారపడు తున్నారు. సెక్యూర్ ప్యాకే జింగ్, సీరియలైజేషన్, క్యూఆర్-ఆధారిత వెరిఫికేషన్, ట్రాక్-అండ్-ట్రేస్ (వస్తువు గమనాన్ని గుర్తించే) సాంకేతి కతల వంటి సురక్షిత, గుర్తింపు పరిష్కారాలపై వినియోగదారులకు విస్తృత అవగాహన కల్పించడం ద్వారా ఈ లోపాన్ని తక్షణమే సరిదిద్దాలని ఆస్పా భావిస్తోంది.

తమ నిరంతర అవగాహన ప్రయత్నాలలో భాగంగా, ఈ నివేదిక ప్రాంతీయ పరిధి విస్తరిస్తోందని కూడా ఆస్పా నొక్కిచెప్పింది. ASPA--CRISIL భారతదేశంలో నకిలీల స్థితిగతులు 2025' నివేదికను మొదట మార్చి 2026 లో ముంబైలో ప్రారంభించారు. ఢిల్లీ ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న ASPA, ఇప్పుడు తన "ఫేక్ ఫ్రీ ఇండి యా" (నకిలీ రహిత భారత్) వినియోగదారు అవగాహన ప్రచారాన్ని హైదరాబాద్‌కు తీసుకువచ్చింది. ఇది వివిధ ప్రాంతాలలో నకిలీల ప్రభావంపై అవగాహన పెంచేందుకు ఆ సంస్థ దేశవ్యాప్తంగా చేస్తున్న ప్రయత్నాన్ని ప్రతిబింబి స్తుంది. ఈ వినియోగదారు అవగాహన సందేశాన్ని మరింత విస్తృతమైన ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా తమ నిరంతర మద్దతును అందించాలని ఆస్పా కోరింది. అవగాహన, మద్దతు, పరిశోధన, ఆవిష్కరణ అనే తన నాలుగు ప్రధాన స్తంభాల ద్వారా ఆస్పా నిరంతరం చేస్తు న్న ప్రయత్నాలలో ఈ నివేదిక కూడా ఒక భాగం. నకిలీ వస్తువుల పట్ల వినియోగదారులలో మరింత అవగాహన పెంచడం, చట్టవిరుద్ధమైన, నకిలీ ఉత్పత్తులకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలను బలోపేతం చేయడానికి అవసరమైన డేటా-ఆధారిత అంతర్దృష్టులను సంబంధిత భాగస్వాము లకు అందించడమే దీని ముఖ్య ఉద్దేశం.



**హైదరాబాద్, ఆగస్టు 24 (వన్‌నేషన్): మా కేశవ్ మెమోరియల్ హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) 2002 SSC బ్యాచ్ విద్యార్థులు డాక్టర్ బి. లక్ష్మయ్య గారిని సన్మానించడం ఒక గర్వకారణమైన సందర్భం.**

# ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్




**హైదరాబాద్, ఆగస్టు 24 (వన్‌నేషన్):** ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ ఆధ్వర్యంలో 2026 ఆగస్టు 23న హైదరాబాద్‌లో జరిగిన గ్రాండ్ లాంచ్ మీడియా కాన్‌క్లేవ్లో, సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం--1860 కింద ఏర్పాటు చేసిన ఫెడరేషన్ ఈ క్రింది కార్యాచరణ ప్రణాళికను ఆమోదించింది.

ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ లో సభ్య క్లబ్బులు: 1.ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా, 2.ప్రెస్ క్లబ్ హైదరాబాద్, 3.గౌహతి ప్రెస్ క్లబ్, 4.ముంబై ప్రెస్ క్లబ్, 5.చండీగఢ్ ప్రెస్ క్లబ్, 6.అగర్తలా ప్రెస్ క్లబ్, 7.కోల్‌కతా ప్రెస్ క్లబ్, 8.స్టేట్ ప్రెస్ క్లబ్, మధ్యప్రదేశ్, 9.చెన్నై ప్రెస్ క్లబ్, 10.బెంగళూరు ప్రెస్ క్లబ్.

### కార్యాచరణ ప్రణాళిక

జర్నలిజం అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా ఉన్న ప్రెస్ క్లబ్‌లతో వివిధ కార్యక్రమాలు, కార్యక్రమాల అమలు, ఉమ్మడి చర్యల విషయంలో సమన్వయం చేయడం. భారత రాజ్యాంగంలోని లిఆర్టికల్ 19(1)(ఋ)లిలో పేర్కొన్న విధంగా జర్నలిజాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు పత్రికా స్వేచ్ఛను మరింత బలోపేతం చేయడం. జర్నలిస్టులు, మీడియా సిబ్బంది ఎదుర్కొంటున్న భద్రత, రక్షణ (శారీరక, మానసిక, ఉద్యోగ సంబంధిత) సమస్యలు, ఇతర ఇబ్బందులను వెలుగులోకి తీసుకురావడం. చట్టబద్ధమైన జర్నలిజం నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలు లేదా ఇతర ప్రభుత్వేతర సంస్థల వేధింపులు, చర్యలను ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు న్యాయ సహాయం అందించడం. పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛపై ప్రతికూల ప్రభావం చూపే ఏదైనా చట్టానికి వ్యతిరేకంగా చట్టపరమైన జోక్యం చేపట్టడం. తగిన ప్రాధాన్యం ఉన్నప్పటికీ నిధుల కొరతతో ఉన్న అంశాలు, సమస్యలపై పనిచేస్తున్న జర్నలిస్టులకు రిపోర్టింగ్ ఫెలోషిప్‌లు అందించడం. జర్నలిస్టులు, మీడియా సిబ్బంది హక్కుల పరిరక్షణ కోసం ఉమ్మడి వేదిక ఏర్పాటు చేసి, వారి హక్కుల కోసం వాదించడం. దేశంలోని రాష్ట్ర స్థాయి ప్రెస్ క్లబ్‌ల మధ్య మెరుగైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి, సామూహిక చర్యలకు ఏకీకృత వేదికను రూపొందించడం. రాష్ట్ర స్థాయి ప్రెస్ క్లబ్‌ల మధ్య వనరులను పరస్పరం పంచుకునే విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా పరస్పర ప్రయోజనం, అభివృద్ధికి తోడ్పడడం. భారతదేశంలోని పత్రికా రంగ పరిస్థితి, మీడియా ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలపై నివేదికలు, వ్యాసాలు ప్రచురించడం, ఆడియో-విజువల్ కంటెంట్ రూపొందించడం, పరిశోధనలు నిర్వహించడం. జర్నలిస్టుల వృత్తిపరమైన అభివృద్ధి కోసం శిక్షణా కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు, సదస్సులు, ఇతర విద్యా కార్యక్రమాలు నిర్వహించడం. మీడియా అక్షరాస్యత కోర్సులకు అవసరమైన పాఠ్య ప్రణాళికలను రూపొందించడం. విద్యార్థులకు తగిన విద్యా స్థాయిల్లో ఈ కోర్సులను అందించేందుకు విశ్వసనీయమైన ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, ఏజెన్సీలతో కలిసి పనిచేయడం. కష్టకాలంలో ఉన్న జర్నలిస్టులు, ఫొటో జర్నలిస్టులు, ఇతర మీడియా సిబ్బందికి, ముఖ్యంగా వైద్య అత్యవసర పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందుల సమయంలో సకాలంలో సహాయం అందించడం. మీడియా సిబ్బందిలో నైతిక జర్నలిజం పద్ధతులు, వృత్తిపరమైన ప్రమాణాలను ప్రోత్సహించడం. పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల హక్కుల కోసం పనిచేస్తున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సహకరించడం. జర్నలిస్టులు, మీడియా సిబ్బందికి పెన్షన్ పథకాలు, బీమా సౌకర్యాలు, ఇతర సంక్షేమ చర్యలు అందేలా కృషి చేయడం. జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలను నిర్వహించడం.

# కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లో డిమాలిషన్

## చట్టపరమైన నిబంధనల అమలుపై CMC చర్యలు



**కుకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 24 (వన్ నేషన్):** క్రమశిక్షణతో నిబంధనల అమలు జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలిపారు. కమిషనర్ సూచనల మేరకు కుకట్‌పల్లి సర్కిల్ పరిధిలో కూల్చివేత (డిమాలిషన్) కార్యక్రమాలను ప్రారంభించినట్లు వెల్లడించారు. పట్టణంలో చట్టపరమైన నిబంధనలు పాటించేలా, ఉల్లంఘనలపై కఠిన చర్యలు కొనసాగించడంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. సోమవారం అధికారులు ఎల్ఐజి 532, 7వ ఫేస్, కుకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో కూల్చివేత చర్య చేపట్టారు. సంబంధిత అధికారుల ఆదేశాల ప్రకారం, అమలులో ఉన్న చట్టపరమైన మరియు నిబంధనలకు అనుగుణంగా చర్యను నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి బృందాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఈ డిమాలిషన్ డ్రైవ్‌లో పాల్గొని, అవసరమైన చర్యలను విధానబద్ధంగా పూర్తి చేసినట్లు వివరించారు. సైట్‌లో అధికారుల సమన్వయంతో, నిర్ణీత ప్రక్రియలకు అనుగుణంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. అలాగే కమిషనర్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సూచనల మేరకు అవసరమైనప్పుడు మరిన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపడతామని అధికారులు వెల్లడించారు. కుకట్‌పల్లి సర్కిల్ పరిధిలో నియమాలు పాటించేలా తదుపరి చర్యలు కూడా కొనసాగుతాయని తెలిపారు. నివాసితులు, ప్రజలు మున్సిపల్ ఆదేశాలకు సహకరించాలని, అలాగే అమలులో ఉన్న నిబంధనలను పాటించాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కోరారు.

# రాష్ట్రానికి అవమానం

(1వ పేజీ తరువాయి)

సలహాదారు మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం వైఖరితో తెలంగాణకు రావాల్సిన పెట్టుబడులు రావేమోనన్నదే తమ ఆక్రోశమని అన్నారు. కేంద్రంతో సత్సంబంధాలతో సాగాలని తాము ప్రయత్నిస్తున్నా.. కేంద్రం సహకరించడం లేదని తప్పుబట్టారు. మోదీ ప్రధాన మంత్రి అయిన తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం సన్నగిల్లి, నిరంకుశత్వం పెరిగిందన్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రం అడ్డుకుంటోందని, ముందుగానే అన్ని వివరాలు నివేదించినా.. లండన్‌కు అనుమతినిచ్చి.. అమెరికా పర్యటనకు నిరాకరించడాన్ని ఆయన తప్పుబట్టారు.

# ప్రజా విశ్వాసం పునరుద్ధరణకు జర్నలిజం మూల సూత్రాలకు తిరిగి రావాలి: ఎన్. రామ్




హైదరాబాద్, ఆగస్టు 24 (వన్‌నేషన్): ప్రజల్లో మీడియాపై విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు జర్నలిజం తన మూల సూత్రాలైన క్షేత్రస్థాయి రిపోర్టింగ్, పరిశోధనాత్మక జర్నలిజం, సుదీర్ఘ కథనాలు, వివరణాత్మక వార్తా విశ్లేషణకు తిరిగి రావాలని ది హిందూ గ్రూప్ డైరెక్టర్, ప్రముఖ జర్నలిస్ట్ ఎన్. రామ్ అన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ జాతీయ సదస్సులో భాగంగా నిర్వహించిన ప్యానెల్ చర్చలో ఆయన మాట్లాడారు. మీడియా సంస్థలు స్వీయ నియంత్రణ వ్యవస్థలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు జర్నలిస్టుల కోసం పారదర్శక ప్రవర్తనా నియమావళిని అమలు చేయాలని సూచించారు.

విద్యార్థుల్లో వార్తలు, సమాచారాన్ని అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంచేందుకు పాఠశాల విద్యలో, ముఖ్యంగా మధ్య లేదా మాధ్యమిక స్థాయిలో, మీడియా అక్షరాస్యతను ప్రవేశపెట్టాలని ఎన్. రామ్ సూచించారు. తాము చదివే, చూసే సమాచారాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించే అలవాటు విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. స్వీయ నియంత్రణ సంస్థల్లో పనిచేస్తున్న ఎడిటర్లు లేదా మీడియా యజమానులకు బదులుగా జర్నలిస్టులు, గౌరవనీయమైన మీడియా ప్రముఖులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారు. జర్నలిస్టుల ప్రవర్తనా నియమావళికి పార్లమెంట్ రూపొందించే చట్టపరమైన మద్దతు కూడా ఉండాలని అభిప్రాయపడ్డారు.

జర్నలిజం ప్రమాణాలను కాపాడేందుకు, ప్రజల్లో విశ్వాసాన్ని పెంచేందుకు న్యూస్ ఓంబుడ్స్‌మన్ నియామకం కూడా ఉపయోగపడుతుందని ఎన్. రామ్ పేర్కొన్నారు. డిజిటల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల విస్తరణతో సంప్రదాయ జర్నలిజం పద్ధతులు ప్రాధాన్యం కోల్పోవని ఆయన స్పష్టం చేశారు. డిజిటల్ యుగంలో వార్తా సంస్థలు ప్రాథమిక జర్నలిస్టిక్ విలువలకు మరింత కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

"పరిశోధనాత్మక జర్నలిజం ప్రింట్ జర్నలిజం ప్రత్యేక బలం" అని పేర్కొన్న ఎన్. రామ్, దీర్ఘకాలిక కథనాలు, డేటా జర్నలిజం, వివరణాత్మక రిపోర్టింగ్ ద్వారా ప్రింట్ మీడియా తన విశ్వసనీయతను మరింత పెంచుకోవచ్చన్నారు. మీడియా యాజమాన్య ప్రభావం జర్నలిజం ప్రమాణాలపై పడుతున్న తీరుపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాఠకుల ఆర్థిక సహకారంతో నడిచే మీడియా నమూనాలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యామ్నాయ మీడియా నమూనాలకు ఆల్ట్ న్యూస్, ది వైర్ ఉదాహరణలుగా పేర్కొన్నారు.

ప్యానెల్‌లో పాల్గొన్న ఆల్ట్ న్యూస్ సహ వ్యవస్థాపకుడు, ఎడిటర్ ప్రతీక్ సిన్హా మాట్లాడుతూ జర్నలిజం కోసం జర్నలిస్టులు, పాఠకులు భాగస్వాములయ్యే కొత్త ఆర్థిక నమూనాలు అవసరమన్నారు. మీడియా సంస్థలు ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించాలని, పెద్ద టెక్నాలజీ సంస్థలపై అధికంగా ఆధారపడటం తగ్గించాలని సూచించారు. ప్రధాన పత్రికలు డిజిటల్ వేదికల్లో ప్రచురించే వార్తలను పాఠకులు విమర్శనాత్మకంగా పరిశీలించేలా ప్రోత్సహించాలని సిన్హా అన్నారు. యువతకు భౌతిక పత్రికల పరిచయం పెంచేందుకు వీడియోల వంటి ఆధునిక మాధ్యమాలను ఉపయోగించవచ్చని సూచించారు.

ప్రింట్ మీడియా ఇప్పటికీ ఖచ్చితమైన, లోతైన సమాచారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని ది సియాసత్ డైలీ డిజిటల్ డెస్క్ ఎడిటర్ సయ్యదా ఫైజా కిర్మానీ అన్నారు. జర్నలిస్ట్ ఉమా సుధీర్ మోడరేట్ చేసిన ఈ చర్చలో తప్పుడు సమాచారం, ఉద్దేశపూర్వకంగా వ్యాప్తి చేసే దుష్ప్రచారం, రాజకీయ సంస్థలు, మతపరమైన వర్గాలు, స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేసే వర్గాల పాత్రపై కూడా చర్చ జరిగింది. మీడియా ఉద్యోగులకు తక్కువ వేతనాలు చెల్లించడం, మీడియా శిక్షణ సంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడం వంటి అంశాలపైనా పాల్గొన్నవారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులు జర్నలిజం నాణ్యత, మీడియా రంగం స్థిరత్వంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ ఉపాధ్యక్షులు ఎస్ విజయకుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల అతిథులను ఈ సందర్భంగా సత్కరించారు.

# సత్య నగర్ లోని నల్ల పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాల జాతర




కొత్తపేట్/వన్ నేషన్: కొత్తపేట్ డివిజన్ పరిధి సత్యగర్ లో నల్ల పోచమ్మ ఆలయంలో సత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు నాగన్న ఆధ్వర్యంలో బోనాల జాతర ఆదివారం నాడు ఎంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ , ఆర్ఎస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ రాంచందర్ రాజు , మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్ , బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొత్తపేట రాహుల్ గాంధీ, చైతన్యపురి సీఐ సైదులు, ఎస్సై బద్రయ్య, ఎఎస్ఐ లక్ష్మీనారాయణ, మధుసూదన్ యాదవ్ తెలంగాణ బోనాలు ఫెస్టివల్ ప్రెసిడెంట్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దయతో ప్రజలందరూ బాగుండాలని కోరారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా బోనాలు జాతర నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా అతిరథ మహారధులు ముఖ్య అతిథులు పాల్గొంటారని అన్నారు. ఆలయం ప్రారంభించిన మొదటి నుండి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తమకు ఎన్నో విధాలుగా సహకరిస్తున్నారని ఆయన ప్రోత్సాహంతోనే ఇంత ఘనంగా బోనాల జాతర నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ చుట్టుపక్కల్లో సత్య నగర్ లోని ఉమ్మడి హరి హర క్షేత్రం, నల్ల పోచమ్మ దేవాలయం మొత్తం అసోసియేషన్ సహకారంతో తెలంగాణ గవర్నమెంట్ ఇచ్చే ఫండ్ సహకారంతో అట్లాగే అన్ని కార్యక్రమాలు తమ స్వచ్ఛందంగా చేసుకుంటూ ఈ బోనాల జాతరను నిర్వహిస్తున్నామని అన్నారు. శ్రావణ మాసంలో ఇన్ని బోనాలు రావడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఇంక ముమ్ముందు ఇక్కడ బోనాల జాతరను వైభవంగా నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బోనాల జాతరను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# నేను సైతం 2.0' కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెరాల ప్రారంభం ఎల్బీనగర్

## - ట్రాఫిక్ డీసీపీ బి. శ్రీనివాసులు



ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 24 (వన్ నేషన్): మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా నిర్వహిస్తున్న 'నేను సైతం 2.0' కార్యక్రమంలో భాగంగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 74 సీసీటీవీ కెమెరాలను ఎల్బీనగర్ ట్రాఫిక్ డీసీపీ బి. శ్రీనివాసులు, నాగోల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ ప్రారంభించారు.

కృషి నగర్‌లోని పల్లవి డీబీఆర్ అపార్ట్‌మెంట్స్‌లో 30, రాఘవేంద్రనగర్ కాలనీ, తట్టి అన్నారం డబుల్ బెడ్ రూమ్, అన్నవరపు సత్యనారాయణ కాలనీల్లో మరో 44 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మొత్తం 74 కెమెరాలను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎల్‌బీనగర్ ట్రాఫిక్ ఏసీపీ బి. నవీన్‌రెడ్డి, ఎస్ఐలు పి. శివనాగ ప్రసాద్, ఉమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో 'నేను సైతం 2.0' కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 2,58,457 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్‌బీనగర్ జోన్ పరిధిలో 81,183 కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కెమెరాల ఏర్పాటులో ఎల్‌బీనగర్ జోన్‌లోని 104 మంది ప్రజలు భాగస్వాములయ్యారని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న సీసీటీవీ కెమెరాలు నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, ప్రజల భద్రతకు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణతో పాటు శాంతిభద్రతలను మరింత పటిష్ఠంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

కార్యక్రమంలో రాఘవేంద్రనగర్ కాలనీ, తట్టి అన్నారం డబుల్ బెడ్‌రూమ్, అన్నవరపు సత్యనారాయణ కాలనీ ప్రతినిధులు, అపార్ట్‌మెంట్ వాసులు డాక్టర్ విష్ణు, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, శ్రీరాములు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యుఎస్ ఇళ్ల కేటాయింపుల్లో జాప్యంపై ఈటల రాజేందర్ ఆగ్రహం



కుకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 24 (వన్ నేషన్): మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కుకట్‌పల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ నివాసితులను దీర్ఘకాలంగా వేధిస్తున్న గృహ, భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కుకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. గృహ కేటాయింపులకు సంబంధించిన ప్రక్రియలో జాప్యం, ప్రభుత్వ గృహ పథకాల ఆలస్యం, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ తగినంతగా లేకపోవడం వల్ల పరిపాలనా లోపాలు చోటుచేసుకుంటున్నాయని రాజేందర్ ఆరోపించారు. ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాలకు (జుఔ) చెందిన లబ్ధిదారులు విధానపరమైన జాప్యాలు, కేటాయింపులపై ఉన్న అనిశ్చితి కారణంగా చాలా కాలంగా వేచి ఉండాల్సి వస్తోందన్నారు.

అధికారులు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, కేటాయింపు ప్రక్రియను సరళీకరించాలని, అర్హులైన వారికి వీలైనంత త్వరగా ఇళ్లను అందించాలని ఆయన కోరారు. కుకట్‌పల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ తదితర పట్టణ ప్రాంతాల్లో ప్రజా స్థలంపై అక్రమ ఆక్రమణలు, అనధికార ఆక్రమణలు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా భూమిని దుర్వినియోగం చేయడానికి లేదా లాక్కోవడానికి చేసే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు, గృహ సంస్థలను ఆయన కోరారు.

కేంద్ర---రాష్ట్ర సంస్థల మధ్య మెరుగైన సమన్వయం అవసరమని ఎంపీ చెప్పారు. మౌలిక సదుపాయాల నిధులు సమకూర్చేందుకు, చాలా ఏళ్లుగా నిలిచిపోయిన నివాస అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి సహకారం పెరగాలని అన్నారు. ప్రాజెక్టుల ఆలస్యం లబ్ధిదారులను మాత్రమే కాదు, మౌలిక వసతులపై కూడా ఒత్తిడిని పెంచుతుందని వివరించారు.

ప్రభావిత కుటుంబాలకు ఎంపీ భరోసా ఇచ్చారు. తమ సమస్యలను నేరుగా కేంద్ర గృహ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అవసరమైన పరిపాలనా మార్గాల్లో ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకుని, సమయానికి ఉపశమనం కల్పించడంతో పాటు బాధ్యతను కూడా నిర్ధారించే లక్ష్యంతో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో గృహ హక్కులు, ప్రజా భూ పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రజలు, రాజకీయ వర్గాల దృష్టి మరింతగా కేంద్రీకృతమైంది. కేటాయింపు వివాదాలు, భూమికి సంబంధించిన ఫిర్యాదులు, ఆలస్యమైన పౌరాభివృద్ధి పనులపై స్పష్టమైన టైమ్‌లైన్‌ను సంబంధిత శాఖలు ఇప్పించాలని నివాసితులు కోరుతున్నారు.

# బొట్టు నిఖిల్ ఆధ్వర్యంలో జరిగిన తొట్టెల కార్యక్రమంలో సుధీరన్నతో పాల్గొన్న చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



కొత్తపేట్; ఆగస్టు,24 (వన్ నేషన్): కొత్తపేట్ బోనాల జాతరలో భాగంగా చైతన్యపురి డివిజన్ లోని మారుతీ నగర్ లో బొట్టు నిఖిల్ ఆధ్వర్యంలో జరిగిన తొట్టెల కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే సుధీరన్న గారితో కలిసి పాల్గొన్న చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి.తరువాత న్యూ ఇందిరా నగర్ సాయి ఆధ్వర్యంలో జరిగిన తొట్టెల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# నెక్లెస్ రోడ్‌లో సందడి చేస్తున్న "టీజీఎస్పీడీసీఎల్ పవర్ ఎక్స్‌పో-2026"

**విద్యార్థులు, కళాశాలల యువత, ప్రజల నుంచి భారీ స్పందన**

హైదరాబాద్, ఆగస్టు 24 (వన్‌నేషన్): విద్యుత్ రంగంలో సాంకేతిక అభివృద్ధి, వినూత్న కార్యక్రమాలు, వినియోగదారులకు అందిస్తున్న సేవలు, భద్రతా ప్రమాణాలు, ప్రభుత్వ పథకాలు మరియు ఆధునిక విద్యుత్ వ్యవస్థపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ (TGSPDCL) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న TGSPDCL POWER EXPO--2026'కు నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్‌లో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

ఆగస్టు 22, 23, 24 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ పవర్ ఎక్స్‌పోకు పాఠశాల విద్యార్థులు, ఇంజినీరింగ్ కళాశాలలు, ఇతర కళాశాలల విద్యార్థులు,



విద్యుత్ రంగంపై ఆసక్తి ఉన్న యువతతో పాటు సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి నుంచి వినియోగదారుడి ఇంటి వరకు విద్యుత్ ఎలా చేరుతుంది? విద్యుత్ పంపిణీ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది? వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా కోసం TGSPDCL చేపడుతున్న చర్యలు ఏమిటి? వంటి అంశాలను ప్రత్యక్ష నమూనాలు, ప్రదర్శనలు మరియు వివరణల ద్వారా తెలుసుకునే అవకాశం సందర్శకులకు కల్పించారు.

### విద్యార్థులకు ప్రత్యేక ఆకర్షణగా క్విజ్‌లు

పాఠశాలలు, ఇంజినీరింగ్ కళాశాలలు మరియు ఇతర విద్యాసంస్థల విద్యార్థులను ప్రత్యేకంగా ఆహ్వానిస్తూ ఎక్స్‌పోను రూపొందించారు. విద్యుత్ భద్రత, విద్యుత్ పొదుపు, సాంకేతిక పరిజ్ఞానం మరియు విద్యుత్ పంపిణీ వ్యవస్థపై అవగాహన పెంచేందుకు ప్రతి గంటకు స్పాంటేనియస్ క్విజ్‌లు నిర్వహిస్తున్నారు. విజేతలకు బహుమతులతో పాటు TGSPDCL లోగోతో కూడిన స్మారక వస్తువులను అందిస్తున్నారు.

### ఆకట్టుకుంటున్న వర్కింగ్ మోడల్స్

ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన 132 కేవీ మినియేచర్ సబ్‌స్టేషన్, 33 కేవీ సబ్‌స్టేషన్ మోడల్, గ్లాస్ సెక్షన్ ద్వారా చూపిస్తున్న 33 కేవీ అండర్‌గ్రౌండ్ కేబుల్ లేయింగ్ ప్రక్రియ, లైన్‌మన్ భద్రతా పరికరాలతో కూడిన మానికిన్, ఎర్తింగ్ విధానాల ప్రదర్శన విద్యార్థులు మరియు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. 33 కేవీ నుంచి ఎల్‌టీ స్థాయి వరకు విద్యుత్ లైన్ల నిర్మాణంలో ఉపయోగించే కండక్టర్లు, కేబుల్స్, స్విచ్‌గేర్, మీటర్లు తదితర పరికరాలను ప్రత్యక్షంగా ప్రదర్శించడం ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థపై ప్రాక్టికల్ అవగాహన కల్పిస్తున్నారు.

### ప్రభుత్వ పథకాలు -- ప్రజలకు సులభమైన వివరణ

ప్రజలకు నేరుగా ప్రయోజనం కలిగించే గృహ జ్యోతి, వ్యవసాయ విద్యుత్ సేవలు, 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగానికి సంబంధించిన పథకాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా, PM-KUSUM కింద సోలార్ పంపుల విద్యుదీకరణ, PM Surya Ghar, EV ఛార్జింగ్ స్టేషన్లు, సోలార్ మోడల్ విలేజ్ వంటి కార్యక్రమాలను ఎక్స్‌పోలో ప్రత్యేకంగా వివరించారు.

### సాంకేతికతతో మరింత బలోపేతమైన విద్యుత్ సేవలు

వినియోగదారులకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు TGSPDCLలో అమలు చేస్తున్న Employee Portal, Legal Service Portal, TGAIMS, SASA Portal, వెబ్‌సైట్, వివిధ మొబైల్ యాప్స్ మరియు AI ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం వంటి



ఐటీ కార్యక్రమాలను కూడా ఎక్స్‌పోలో ప్రదర్శిస్తున్నారు.

### భద్రతకు అత్యధిక ప్రాధాన్యం

విద్యుత్ వినియోగదారులతో పాటు ఫీల్డ్ సిబ్బంది భద్రతకు సంస్థ ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేసే విధంగా సేఫ్టీ టూల్ కిట్లు, ట్రీ ప్రూనర్లు, బకెట్ ల్యాడర్లు, ఇతర భద్రతా పరికరాలు ప్రదర్శిస్తున్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లు మరియు ఇతర విద్యుత్ installations సమీపంలో ప్రజలు పాటించాల్సిన Dos & Don'ts కూడా సులభంగా అర్థమయ్యే విధంగా వివరిస్తున్నారు.

### నూతన ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణ

ఎక్స్‌పోలో TGSPDCL చేపడుతున్న ఆధునిక విద్యుత్ మౌలిక వసతుల ప్రాజెక్టులు కూడా సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఓవర్‌హెడ్ లైన్లను అండర్‌గ్రౌండ్ కేబుల్స్‌గా మార్చే జఖ=జు ప్రాజెక్టుతో పాటు, ఫ్లైఓవర్ల కింద అందుబాటులో ఉన్న స్థలాన్ని వినియోగిస్తూ ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ Hybrid Model Indoor Substationsపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నారు.

### విద్యార్థుల నుంచి భారీ స్పందన

ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, ఇంజినీరింగ్ మరియు ఇతర కళాశాలల విద్యార్థులు విద్యుత్ రంగానికి సంబంధించిన ప్రత్యక్ష నమూనాలు, వర్కింగ్ మోడల్స్, క్విజ్‌లు మరియు సాంకేతిక ప్రదర్శనల పట్ల ఎంతో ఆసక్తి చూపుతున్నారు. పుస్తకాల్లో చదివే విద్యుత్ వ్యవస్థను ప్రత్యక్షంగా చూసి, దాని పనితీరును అర్థం చేసుకునే అవకాశం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. రెండవ రోజు కళాశాల విద్యార్థులు మరియు సాధారణ ప్రజలకు ప్రత్యేకంగా ఎక్స్‌పోను అందుబాటులో ఉంచడంతో పాటు, విద్యుత్ ఉత్పత్తి నుంచి TGSPDCL ద్వారా వినియోగదారుడి వరకు విద్యుత్ ప్రయాణాన్ని వివరించే ప్రత్యేక లేజర్ షోను ఏర్పాటు చేశారు. మూడవ రోజు కూడా సాధారణ ప్రజలకు ఎక్స్‌పోను అందుబాటులో ఉంచి, వివిధ స్టాళ్లు, మినియేచర్ మోడల్స్, లేజర్ షో, క్విజ్ కార్యక్రమాలు కొనసాగించడంతో పాటు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

"విద్యుత్ సేవలు -- ప్రజల కోసం, ప్రజలతో కలిసి" TGSPDCL నిర్వహిస్తున్న ఈ పవర్ ఎక్స్‌పో కేవలం విద్యుత్ పరికరాల ప్రదర్శన మాత్రమే కాకుండా, విద్యుత్ రంగంలో జరుగుతున్న మార్పులు, ఆధునిక సాంకేతికత, వినియోగదారుల సేవలు, భద్రత, పునరుత్పాదక ఇంధనం మరియు భవిష్యత్ విద్యుత్ వ్యవస్థపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించే వేదికగా నిలుస్తోంది.

ప్రజల నుంచి లభిస్తున్న అపూర్వ స్పందన TGSPDజూపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని, విద్యుత్ రంగంలోని సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలనే ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అధికారులు తెలిపారు.

విద్యుత్ రంగంలో భవిష్యత్ తరాలకు అవగాహన కల్పిస్తూ -- సాంకేతికతను ప్రజలకు చేరువ చేస్తూ -- సురక్షితమైన, నాణ్యమైన, విశ్వసనీయ విద్యుత్ సేవల దిశగా TGSPDCL తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.



# ప్రమాదంలో గాయపడిన బీజేపీ నాయకురాలు, అడ్వకేట్ మహేశ్వరీకి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ పరామర్శ

ఎమ్మిగనూరు ఆగస్టు 24 (వన్‌నేషన్): బైక్ ప్రమాదంలో గాయపడి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న బీజేపీ నాయకురాలు, అడ్వకేట్ మహేశ్వరిని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ గారు పరామర్శించారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని ఎన్.ఎం.టి కాలనీలోని మహేశ్వరీ గారి స్వగృహానికి వెళ్లిన ఆయన, ఆమె



ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ప్రమాదం జరిగిన తీరుతో పాటు ప్రస్తుతం అందుతున్న వైద్య సేవల వివరాలను మహేశ్వరీ భర్త కేశవ గారిని అడిగి తెలుసుకున్నారు. మహేశ్వరీ గారు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితాన్ని కొనసాగించాలని గురురాజ్ దేశాయ్ గారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.మహేశ్వరీ గారి ఆరోగ్య పరిస్థితిపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వైద్యుల సూచనలు పాటిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామన్న గౌడ్ గారు, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర గారు , బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి గారు , కల్లెలు శివ గారు , శివ గారు , పంపయ్య గారు , అబ్దుల్ గారు తదితరులు పాల్గొన్నారు. మహేశ్వరిని పరామర్శించి, ఆమె త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత

బాలాపూర్, ఆగస్టు 24 (వన్‌నేషన్): 2017 వరకు ఇల్లు, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి ఇప్పుడు ఎందుకు రిజిస్ట్రేషన్ చేయడం లేదని జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ పరిధిలోని చింతలకుంట రెవెన్యూ (1/2) న్యూ బృందావన్ నగర్ 250 ఇల్లు, సర్వేనెంబర్ (1/2ఆ ) 115 ఇళ్ల కలనివాసులు జిల్లా కలెక్టర్ కార్యాలయం, బాలాపూర్ మండల



ఎమ్మార్వో కు వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో ఎల్ఆర్ఎస్ కట్టి, ఇంటి నిర్మాణ పర్మిషన్లు తీసుకొని నిర్మాణాలు చేపట్టిన వాటిని కూడా రిజిస్ట్రేషన్లు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చేతులు తడపందే రిజిస్ట్రేషన్లు అవ్వడం లేదని వాపోయారు. ప్రోహిబిటెడ్ ల్యాండ్ జాబితా నుండి సర్వేనెంబర్ ( 1/2, 1/2ఆ ) ను తొలగించాలని మాజీ కార్పొరేటర్ ఇంద్రవత్ రవి నాయక్, కాలనీవాసులు అధికారులను కోరారు.ఛ

# పకోడా హబ్‌లో వేడివేడిగా... క్రిస్పీగా... స్పైసీగా... రుచికరమైన స్నాక్స్!

**మాదాపూర్‌లో పకోడా హబ్‌ను ప్రారంభించిన సినీనటుడు వెంకట్**

హైదరాబాద్, ఆగస్టు 24 (వన్‌నేషన్): ఫుడ్ లవర్స్‌కు సరికొత్త రుచులను పరిచయం చేస్తూ మాదాపూర్‌లో మరో ప్రత్యేకమైన ఫుడ్ డెస్టినేషన్ అందుబాటులోకి వచ్చింది. వేడివేడిగా తయారుచేసి, కరకరలాడే క్రిస్పీ టెక్స్చర్‌తో పాటు మసాలా, స్పైసీ ఫ్లేవర్స్‌తో నోరూరించే వంటకాలను అందించే పకోడా హబ్ రెస్టారెంట్ తాజాగా ప్రారంభమైంది. దుర్గం చెరువు మెట్రో స్టేషన్ కింద, మాదాపూర్‌లో



ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్‌ను ఆదివారం సినీనటుడు వెంకట్ ప్రారంభించారు. పకోడా హబ్‌లో ప్రతి బైట్‌లోనూ క్రిస్పీ టెక్స్చర్, మసాలా ఫ్లేవర్, స్పైసీ టచ్ ఉండేలా ప్రత్యేకంగా మెనూను రూపొందించినట్లు సినీనటుడు వెంకట్ తెలిపారు. ఫ్రెష్ పదార్థాలను ఉపయోగించి, ఆర్డర్ చేసిన వెంటనే వేడివేడిగా తయారు చేసి సర్వ్ చేయడం రెస్టారెంట్ ప్రత్యేకత అన్నారు. బయటకు గోల్డెన్ క్రిస్పీగా, లోపల జ్యూసీగా ఉండేలా తయారు చేసే స్టార్టర్స్ ఫుడ్ లవర్స్‌ను తప్పకుండా ఆకట్టుకుంటాయని చెప్పారు. పకోడా హబ్ నిర్వాహకులు శరత్ చంద్ర మాట్లాడుతూ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సరదాగా గడుపుతూ వేడివేడి స్నాక్స్ ఆస్వాదించాలనుకునే వారికి పకోడా హబ్ మంచి ఎంపికగా నిలుస్తుందని తెలిపారు. సాధారణ స్నాక్స్‌కు భిన్నంగా స్పైసీ, ట్యాంగీ, క్రిస్పీ ఫ్లేవర్స్‌తో ప్రత్యేకమైన రుచిని అందించడమే తమ లక్ష్యమన్నారు. ఇక్కడి మెనూలో చికెన్ పకోడా, పనీర్ 65, మష్రూమ్ పకోడా, క్రీమీ చికెన్, లూస్ ప్రాన్స్ వంటి నోరూరించే వంటకాలతో పాటు మరెన్నో స్పెషల్ స్నాక్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



ముఖ్యంగా వేడివేడిగా... కరకరలాడే క్రిస్పీ బైట్స్... ఘుమఘుమలాడే మసాలా... సరైన స్పైసీ కిక్ కలిసిన ఈ వంటకాలు ఫుడ్ లవర్స్‌కు కొత్త టేస్ట్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తున్నాయని అన్నారు.

ఒక్కసారి టేస్ట్ చేస్తే మరోసారి రావాలనిపించేలా "క్రిస్పీ బైట్... స్పైసీ కిక్... ఫుల్ టేస్ట్" పకోడా హబ్ ప్రత్యేకతగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. మాదాపూర్‌లో స్నాక్స్ ప్రియులకు కొత్త రుచుల గమ్యస్థానంగా పకోడా హబ్ నిలవనుంది.